ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 23-12- 2024 | సంపుటి: 15 , సంచిక: 264, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## ముదురుతున్న తొక్కిసలాట

# వివాదం

### అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రానివ్వొద్దని ఆదేశిస్తూ సీఐ లేఖ.. అయినా పట్టించుకోని యాజమాన్యం

### మహిళ చనిపోయిందన్నా స్పందించని అర్జున్ - డీసీపీ వచ్చిన తర్వాత బయటకొచ్చారు

### సంధ్య థియేటర్ ఘటనపై ప్రజెంటేషన్ ఇచ్చిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 22: పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సంద ర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట, మహిళ మృతిపై ఎవరి వాదనలు వారు చెబుతున్నారు. థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందిందని, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, థియేటర్ నుంచి వెళ్లిపోవాలని స్వయంగా పోలీసు ఉన్నతాధికారులు వెళ్లి అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన అక్కడి నుంచి వెళ్లలేదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. చివరికి పోలీసు ఉన్నతాధికారులే వెళ్లి ఆయ న్ను బయటకు తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. అలాగే ఆయన వెళ్లిపోయేటప్పుడు కూడా కారు రూఫ్ నుంచి బయటకు వచ్చి చేతులు ఊపారని సీఎం వెల్లడించారు. కానీ, అల్లు అర్జున్ మాత్రం తనకు థియేటర్ వద్ద మహిళ చనిపోయిన సంగతి ఎవరూ చెప్పలేదని మీడియా సమావేశంలో తెలిపారు. మహిళ మరణించిన విషయం మరుసటి రోజు ఉదయం 10 గంటలకు తనకు తెలిసిందన్నారు. తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, వ్యక్తిత్వ హననం చేస్తున్నారనీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4న రాత్రి సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందనే దానిపై ఆదివారం వీడియోల తో సహా 'మినిట్ టు మినిట్' వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు చూపారు. ఆ రోజు రాత్రి 9 నుంచి 12 గంటల వరకు జరిగిన ఘటనలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుష్ప-2 ప్రీమియర్ షో చూడడానికి అల్లు అర్జున్ థియేటర్‌కు రావద్దని పోలీసులు స్పష్టంగా చెప్పారన్నారు. ఆయన రాకకు అనుమతి ఇవ్వలేదని.. ఈ విషయాన్ని థియేటర్ యాజమాన్యం అర్జున్‌కు చెప్పారో, లేదో తమకు తెలియదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకొని ముందుకెళ్తామని తెలిపారు.

**బౌన్సర్ల భరతం పడతాం**

ప్రస్తుతం సంధ్య థియేటర్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనని సీపీ ఆనంద్ అన్నారు. అయితే వీఐపీలు, వీవీఐపీల వద్ద ఉండే బౌన్సర్లు, బౌన్సర్లను సరఫరా చేసే ఏజెన్సీలను హెచ్చరించారు. జనాన్ని అడ్డగోలుగా తోసేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. బౌన్సర్లను పెట్టుకున్న వారిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న పోలీసులను తోసినా, వారిపై చెయ్యి వేసినా వదిలిపెట్టబోమన్నారు. సంధ్య థియేటర్‌లో పోలీసులను బౌన్సర్లు తోసేసినట్లు వీడియో ఫుటేజీలు ఉన్నాయన్నారు.

**10 వేల కెమెరాల ఫుటేజీని పరిశీలించాం**

'సంధ్య థియేటర్ ఘటనపై అనేక రకాల వాదనలు వచ్చాయి. మా సోషల్ మీడియా బృందం శోధన చేసింది.

తరువాయి 2వ పేజీలో...



## నవోదయ స్కూళ్లకు

# స్థలం కేటాయించండి

### - ముఖ్యమంత్రిని కోరిన బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్

### - ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో సీఎంను కలిసిన ఎంపీ

హైదరాబాద్, డిసెంబరు 22: నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయ స్కూళ్ల ఏర్పాటు కోసం 20 ఎకరాల చొప్పున స్థలాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో ఆదివారం ఆయన్ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో పాటుగా ధర్మపురి అరవింద్ కలిశారు. ఇటీవల జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో నవోదయ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌ను వారు కలిసి 2 స్కూళ్లకు చెరి 20 ఎకరాల స్థలం కేటాయించాలని కోరారు. అదే విధంగా జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. కాగా.. నిజామాబాద్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపైనా సీఎం రేవంత్, ధర్మపురి అరవింద్ ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. మాధవ్‌నగర్ ఆర్వోబీని కేంద్రం మంజూరు చేసిందని, నిర్మాణ వ్యయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించాల్సి ఉందన్నారు. అడివి మామిడిపల్లి ఆర్వోబీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైందని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆ నిధులను ఇతర పనులకు మళ్లించారని వివరించారు. కంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, తాను చేసిన విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని ధర్మపురి అరవింద్ ఓ ప్రకటనలో వెల్లడించారు.

# వచ్చేనెల దావోస్‌కు రేవంత్

### ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు హాజరు

### భారత్ నుంచి చంద్రబాబు సహా ముగ్గురు సీఎంలు

### నారా లోకేశ్‌తోపాటు పలు రాష్ట్రాల మంత్రులూ హాజరు



న్యూఢిల్లీ, డిసెంబరు 22: దాదాపు 100 మందికిపైగా సీఈవోలు హాజరుకానున్న ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనమిక్ ఫోరం) వార్షిక సదస్సుకు తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహా భారత్ నుంచి కనీసం ముగ్గురు సీఎంలు హాజరుకానున్నారు. వచ్చే నెల 20 నుంచి దావోసలో ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఏపీ మంత్రి నారా లోకేశ్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తమిళ నాడు మంత్రి టీఆర్‌బీ రాజా, యూపీ మంత్రి సురేశ్ ఖన్నా తదితరులు పాల్గొననున్నారు. స్విస్ స్కై రిసార్ట్‌లో జరిగే ఈ సదస్సుకు పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది 'కొలాబరేషన్ ఫర్ ది ఇంటెలిజెంట్ ఏజ్' అనే ప్రధాన థీమ్‌తో సదస్సును నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50 మంది దేశాధినేతలు, ప్రభుత్వాల ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. భారత్ నుంచి అదానీ, రిలయన్స్, టాటా, బిర్లా, భారతీ, మహీంద్రా, గోద్రెజ్, జిందాల్, బజాజ్, వేదాంత గ్రూపులు సహా పలు వాణిజ్య సమూహాల టాప్ ఎగ్జిక్యూటివ్‌లు, పౌర సమాజాల సభ్యులు కూడా హాజరుకానున్నారు. 'ఇండియాస్ ఎకనమిక్ బ్లూప్రింట్' సహా పలు సెషన్లలో భారత ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

# అల్లు అర్జున్ బెయిల్ రద్దు చేయండి!

### - హైకోర్టులో నేడు పిటిషన్ వేయనున్న పోలీసులు

### - కేసు విచారణ దశలో మీడియా సమావేశం పెట్టడంపై సీరియస్

### - ఏ పోలీసు అధికారీ తనతో మాట్లాడలేదన్న అల్లు అర్జున్

### - వ్యాఖ్యలపైనా పూర్తి ఆధారాల సేకరణ



హైదరాబాద్, డిసెంబరు22 : సినీ హీరో అల్లు అర్జున్ పెట్టిన ప్రెస్‌మీట్ ఆయనకు చిక్కులు తెచ్చేలా కనిపిస్తోంది. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో మధ్యంతర బెయిలుపై విడుదలైన అల్లుఅర్జున్ విలేకరుల సమావేశం నిర్వహించడాన్ని హైదరాబాద్ నగర పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. బెయిల్ నిబంధనలను ఉల్లంఘించి దర్యాప్తును ప్రభావితంచేసేలా మాట్లాడడంతో ఆయన బెయిలును రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ వేయడానికి పోలీసులు సిద్ధమయ్యారు. ఘటన జరిగాక ఏ పోలీసు అధికారీ తనతో మాట్లాడలేదన్న అర్జున్ వ్యాఖ్యలపైనా పూర్తి ఆధారాలను సేకరించారు. అర్జున్‌కు ఊరట లభించేలా వచ్చే నెల21వరకు మధ్యంతర బెయిల్ ఇస్తూ..విచారణలో పోలీసులకు సహకరించాలని అర్జున్‌ను హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న అర్జున్ హైకోర్టు ఆదేశాలతో విడుదలైనప్పటికీ కేసుకు సంబంధించిన విషయాలను బహిరంగంగా మాట్లాడకూడదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఈకేసుకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఘాటుగా మాట్లాడిన తర్వాత అల్లుఅర్జున్ ఆగమేఘాల మీద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రేవతి మృతి విషయం ఎవరూ తనకు చెప్పలేదని, తన వ్యక్తిత్వ హననం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు విచారణలో ఉన్న సమయంలో దానికి సంబంధించిన విషయాలపై అర్జున్ బహిరంగంగా మాట్లాడడం తప్పని పోలీసు అధికారులు అంటున్నారు. ఈక్రమంలోనే అర్జున్‌కు ఇచ్చిన మధ్యంతర బెయిలును రద్దు చేయాలంటూ చిక్కడపల్లి పోలీసులు హైకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. కాగా, అర్జున్ తన న్యాయ బృందానికి చెందిన నిరంజన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి సలహామేరకే మీడియాతో మాట్లాడారని సమాచారం. శనివారం అర్జున్ మీడియాతో మాట్లాడినప్పుడు అతని పక్కనే హైకోర్టు న్యాయవాది అశోక్‌రెడ్డి కూర్చున్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడిన దానికి కౌంటర్ ఇవ్వాలని అర్జున్ పెట్టిన ప్రెస్‌మీట్ ఆయనకే తిప్పికొట్టిందని పోలీసులవర్గాల్లో చర్చ జరుగుతోంది.

**శ్రీతేజ్ కోసం రూ.2 కోట్లతో ట్రస్టు!..** సంధ్య థియేటర్ ఘటనలో ప్రాణాపాయ స్థితికి చేరి ప్రస్తుతం కోలుకుంటున్న శ్రీతేజ్‌ను కోసం అల్లుఅర్జున్ ఓ ట్రస్టు ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. అర్జున్, సుకుమార్, మైత్రి మూవీమేకర్స్ కలిసి దాదా పు రూ.2కోట్లను ట్రస్టులో జమచేసి అతని వైద్యం, భవిష్యత్తు కోసం ఖర్చు చేయాలనుకుంటున్నట్టు సమాచారం.

# అడ్డగోలుగా.. మద్యం దందా!

### మెట్ పల్లి పట్టణంలో వైన్స్ వద్ద ఆరుబయటే సిట్టింగ్‌లు

ప్రజా కలం ప్రత్యేకం..

### జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్‌రూంలు

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న లిక్కర్ మాఫియా - మద్యం వ్యాపారంలో ఖద్దర్ నేతలు

### అడిగేందుకు జంకుతున్న ఎక్సైజ్ అధికారులు - మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు

జగిత్యాల డిసెంబర్ 22(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :

జిల్లాలో మద్యం వ్యాపారం హద్దులు దాటుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. లక్కీ డ్రా ద్వారా అదృష్టం కలిసి రావడంతో మద్యం వ్యాపారంలో అడుగుపెట్టిన వారంతా అడ్డగోలు సంపాదనకు ఎగబడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రతీ వైన్‌షాపునకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. కానీ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్‌రూంలను ఏర్పాటు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పర్మిట్‌రూంలో వాష్‌రూం, తాగునీటి వసతిని మాత్రమే అందుబాటులో ఉంచాలి. కానీ కొందరు లిక్కర్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా సిట్టింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.మద్యం షాపుల చుట్టుపక్కల తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేస్తూ మందుబాబులను మత్తులో ముంచుతున్నారు. ఇప్పటికే మండలాల్లో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలపై ఫిర్యాదులున్నాయి. అయినా అడ్డగోలుగా పర్మిట్‌రూంలను ఏర్పాటు చేస్తూ మద్యం విక్రయాలు చేస్తున్నారు. జిల్లాలో 71 మద్యం దుకాణాలు, వందల సంఖ్యలో ఉన్న బెల్ట్ దుకాణాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం విక్రయాలపై నిఘా ఉంచేందుకు ప్రతీ వైన్స్ షాపు ముందు మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా కొన్ని దుకాణాల వద్ద సీసీ కెమెరాలు కనిపించడం లేదు. అక్కడక్కడ ఏర్పాటు చేస్తున్న అవి పని చేయడం లేదని తెలుస్తోంది. కేవలం టార్గెట్‌పైననే ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సారిస్తున్న ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మొత్తానికి మందుబాబుల ఆగడాలు మితిమీరి పోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**చెప్పిందే చేయాలంటున్న నేతలు..**

మద్యం వ్యాపారం అదుపు తప్పడంతో ప్రశ్నించే ప్రయత్నం చేస్తున్న అధికారులను తాము చెప్పిందే చేయాలంటూ ఖద్దరు నేతలు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో మద్యం దుకాణాలను దక్కించుకున్న వారిలో ఎక్కువ మంది రాజకీయ నాయకులే ఉన్నారు. కొంత మంది నేతలు గ్రూపులుగా ఏర్పడి తలోకొంత పెట్టుబడులు పెట్టి మద్యం దందాను నడుపుతున్నారు. నేతలు తమ రాజకీయ పలుకుబడితో అధికారులను తమ దారికి తెచ్చుకుంటున్నారు. కొన్ని విషయాలను చూసీ చూడనట్లుగానే వదిలేయాలంటూ హెచ్చరికలు చేస్తున్నారు. వింటే సరే.. లేకుంటే బదిలీ వేటు తప్పదంటూ బెదిరింపులకు దిగుతున్నారు. నియోజక వర్గ స్థాయి నేతలు కూడా తమ అనుచరుల వ్యాపారాల వైపు చూడవద్దంటూ ఉన్నతాధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిసింది. దీంతో నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారం చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు అడిగేందుకు జంకుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. కొందరు అధికారులకు నెలవారీగా మాముళ్లను ముట్టజెప్పడంతో సైలెంట్ అయిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో పర్మిట్‌రూంల దందాపై ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**యథేచ్ఛగా సిట్టింగ్‌లు..**







నిబందనల ప్రకారం పర్మిట్‌రూంల్లో ఎలాంటి సిట్టింగ్‌లు చేయకూడదు. కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు, సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేయరాదు. మందుబాబులు మద్యాన్ని కొనుగోలు చేసుకొని నిలబడి తాగి వెళ్లి పోవాల్సి ఉంటుంది. కానీ కొందరు వ్యాపారులు అత్యాశతో పర్మిట్‌రూంల్లో ఇష్టారాజ్యంగా సిట్టింగ్‌లను ఏర్పాటు చేస్తూ మద్యాన్ని తెగ తాగిస్తున్నారు. దీంతో కొన్ని మద్యం దుకాణాలు చిన్న పాటి బార్లను తలపిస్తున్నాయి. తప్పతాగి పర్మిట్‌రూంలలోనే స్పృహాలేకుండా పడిపోతున్నా వ్యాపారులు పట్టించుకోవడం లేదు. పర్మిట్‌రూమ్‌ల్లోనే యథేచ్ఛగా తినుబండరాల విక్రయాలను చేస్తున్నారు. కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తున్నా అధికారులకు మాత్రం పట్టింపే లేకుండా పోతోంది. గ్లాసులు, స్టఫ్, వాటర్ బాటిళ్లు, ప్యాకెట్లను విక్రయిస్తూ అధిక ధరలతో దండుకుంటున్నారు. పర్మిట్‌రూంల ముందు తినుబండరాలను విక్రయించే చిరు వ్యాపారుల నుంచి లక్షల రూపాయలను డిమాండ్ చేస్తూ వసూలు చేస్తున్నారు. ఒక్కో వ్యాపారి నుంచి ఏడాదికి రూ.లక్షల వరకు అదనంగా వసూలు చేస్తున్నారంటే పర్మిట్‌రూంల దందా ఏ విధంగా ఉందో తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి జిల్లా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే...

# ముదురుతున్న తొక్కిసలాట వివాదం

మొదటి పేజీ తరువాయి...

అల్లు అర్జున్ ప్రెస్‌మీట్, అసెంబ్లీలో జరిగిన చర్చపైనా మేం స్పందించాం. దాదాపు వారం రోజులుగా 10 వేల కెమెరాలు, చాలా మంది ప్రజలు తమ సెల్‌ఫోన్లలోనూ వీడియోలు తీశారు. అక్కడ ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా చానెళ్ల ద్వారా వచ్చిన బైట్స్‌ను పరిశీలించాం. అన్నింటినీ క్రోడీకరించి పది నిమిషాల వీడియోను రూపొందించాం' అని సీపీ వివరించారు.

ఈ నెల 2న సాయంత్రం 5.35 గంటలకు సంధ్య థియేటర్ మేనేజర్ నాగరాజు ఏసీపీ కార్యాలయంలో దరఖాస్తు అందజేసి, ఆ తర్వాత ఎస్‌హెచ్‌వోకి ఇచ్చారు. 3న థియేటర్‌ను సందర్శించిన ఎస్‌హెచ్‌వో.. అల్లు అర్జున్, చిత్ర బృందం వస్తే జనం గుమిగూడే పరిస్థితి వస్తుందని భావించారు. చిత్ర బృందాన్ని రానివ్వొద్దని ఆదేశిస్తూ 4న థియేటర్ యాజమాన్యానికి లెటర్ ఇచ్చారు. ఆ పత్రాలను పీపీటీలో చూపించారు.

**ఆ రోజు జరిగింది ఇదీ..**

ఈ నెల 4న రాత్రి 9.15 గంటలకు అల్లు అర్జున్ మామ, కూతురు ఫార్చ్యునర్ కారులో థియేటర్ లోపలికి వచ్చారు. (వీడియో చూపారు)

ఆ తర్వాత అల్లు అర్జున్ కారు లోపలికి వచ్చేందుకు గేట్ తెరవడంతో జనం ఒక్కసారిగా లోపలికి వచ్చారు. దీంతో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. (పోలీసులు వీడియో చూపారు)

ఆ తర్వాత నల్లరంగు స్కార్పియో కారులో అల్లు అర్జున్ కొడుకు వచ్చాడు. (వీడియో ఉంది)

రాత్రి 9.25 గంటల తర్వాత రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ థియేటర్ గేటు నుంచి లోపలికి వచ్చారు. (వీడియో ఉంది)

సుమారు రాత్రి 9.28 నుంచి 9.34 గంటల సమయంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని మెట్రో స్టేషన్, సంధ్య థియేటర్ వరకు కార్ సన్‌రూఫ్ నుంచి బయటకు వ చ్చిన అల్లు అర్జున్ అక్కడి ప్రజలకు చేతులు ఊపుతూ, అభివాదం చేస్తూ ర్యాలీగా వచ్చారు. జన సమూహం సంధ్య థియేటర్ వైపు కదిలింది. (వీడియో చూపారు)

9.35 సమయంలో దాదాపు ప్రైవేట్ సెక్యూరిటీ (బౌన్సర్లు) 40-50 మంది థియేటర్ మెయిన్ గేట్ లోపలికి ప్రవేశించారు. (వీడియో ఉంది)

9.35-9.40 మధ్య లోయర్ బాల్కనీకి వెళ్లే గ్రిల్ గేట్ మార్గంలో జనం పెరగడంతో గేట్ విరిగి తొక్కిసలాటకు దారి తీసింది. (వీడియో ఉంది)

9.40 సమయంలో అర్జున్ బౌన్సర్లు అప్పర్ బాల్కనీకి వెళ్లే మార్గాన్ని అధీనంలోకి తీసుకొని ఆయ న్ని పైకి తీసుకెళ్లారు. (వీడియో ఉంది)

పెద్దఎత్తున ప్రేక్షకులు రావడంతో లోయర్ బాల్కనీ నిండిపోయింది. ఆ సమయంలో అదే ప్రాంతం లో ఉ న్న రేవతి, ఆమె కుమారుడు శ్రీతేజ స్పృహ కోల్పోయారు. (అక్కడి వీడియో చూపలేదు). అల్లు అర్జున్ అప్పర్ బాల్కనీకి చేరడంతో అతన్ని చూసేందుకు కొందరు లోయర్ బాల్కనీ నుంచి పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. (వీడియో చూపారు)

సుమారు 9.45-9.50 మధ్య అపస్మారక స్థితికి చేరిన రేవతి, శ్రీతేజలను గుర్తించిన పోలీసులు, జనం.. థియేటర్ బయటకు తీసుకొచ్చారు. వారికి పోలీసులు సీపీఆర్ చేసిఆస్పత్రికి తరలించారు.(వీడియో ఉంది)

10.45 గంటల సమయంలో ఏసీపీ ఆస్పత్రి నుంచి తిరిగి వచ్చాక.. థియేటర్ బయట పరిస్థితి, రేవతి చనిపోయిన విషయం, ఆమె కుమారుడు శ్రీతేజ పరిస్థితిపై అర్జున్‌కి తెలియజేయడానికి అనేకసార్లు ప్రయత్నించినా ఆయన మేనేజర్ సంతోష్ అడ్డుపడ్డాడు. తాను తెలియజేస్తానని చెప్పాడు. అర్జున్‌ని తీసుకెళ్లాలని అతనికి చెప్పారు. (వీడియో లేదు)

సుమారు రాత్రి 11.45 వరకు మేనేజర్ అర్జున్‌ని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదు. దీంతో ఏసీపీ నేరుగా అల్లు అర్జున్ దగ్గరకు వెళ్లి రేవతి, శ్రీతేజల పరిస్థితి, బయట రద్దీ ఉన్న జనం గురించి చెప్పి వెళ్లిపోవాలని సూచించారు. కానీ, అల్లు అర్జున్ తాను సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని చెప్పారు. దీంతో సీరియస్ అయిన సెంట్రల్ జోన్ డీసీపీ.. అర్జున్‌ను తీసుకొని వెళ్లాలని అతని మేనేజర్‌కు గట్టిగా చెప్పారు. మేనేజర్ పది నిమిషాలు సమయం అడగ్గా, పోలీసులు ఆలోపు థియేటర్ రూట్ క్లియర్ చేశారు. (వీడియో లేదని, వెతుకుతున్నామని చెప్పారు)

రాత్రి 12.05 గంటల సమయంలో డీసీపీ థియేటర్ లోపలికి వెళ్లి అల్లు అర్జున్‌ని బయటకు తీసుకొచ్చారు. థియేటర్ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలోనూ కారు సన్‌రూఫ నుంచి పైకి వచ్చిన అర్జున్.. మళ్లీ చేతులు ఊపుతూ, అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఆ సమయంలోనూ థియేటర్ ఎదురుగా రోడ్లపై విపరీతమైన రద్దీ నెలకొంది. (వీడియో ఉంది)

**సినిమా చూశాకే వెళ్తానన్నారు: ఏసీపీ**

అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ దగ్గరకెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ తెలిపారు. 'మీరు థియేటర్‌కు వచ్చిన సమయంలో తొక్కిసలాట జరిగింది. దానివల్ల ఒక మహిళ చనిపోగా, బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలి' అని చెప్పామన్నారు. మేనేజర్ తమను అల్లు అర్జున్ వద్దకు వెళ్లనివ్వలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని, అయినా సినిమా చూసిన తర్వాతే వెళ్తామని ఆయన చెప్పారని వెల్లడించారు. డీసీపీ ఆదేశాల మేరకు అల్లు అర్జున్‌ను థియేటర్ లోపలి నుంచి బయటకు తీసుకొచ్చినట్లు వివరించారు.

**15 రోజులుగా మనశ్శాంతి లేదు**

'తొక్కిసలాటలో రేవతి చనిపోవడం చాలా భాధాకరం. 15 రోజుల నుంచి దీని గురించే బాధ పడుతున్నా. మనఃశాంతి లేదు' అంటూ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ సీఐ రాజునాయక్ కన్నీటిపర్యంతమయ్యారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో ఒక ప్రాణాన్ని కాపాడలేకపోయాన్న బాధ ఉందన్నారు. తన చేతుల్లోనే ఆమె ప్రాణం పోయిందని వాపోయారు. తనకు ఇచ్చిన లేఖలోనే ప్రీమియర్ షోకు చిత్ర బృందం రావద్దని ఆదేశిస్తూ థియేటర్ యాజమాన్యానికి తెలియజేశానన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి,డిసెంబర్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు అన్నివిదాల అండగా ఉంటామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు.చాంబర్ నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిశోర్ శారద,ఉపాధ్యక్షుడు మాదరి వినోద్ కుమార్,ప్రదాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ హబిబుల్లా, జాయింట్ సెక్రటరీ పోరాండ్ల పరమేష్,కోశాధికారి కొమరవెల్లి జయప్రకాష్,కార్యవర్గ సభ్యులు గంగుల రవి, దుగ్యాల నర్సింగా రావు,ఉనుకొండ ప్రకాష్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్,ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘాల నిరసన

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 22:

బుగ్గారం మండల కేంద్రం లో ధర్మ సమాజ్,ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిరసన కార్యక్రమం నిర్వహించారు.పార్లమెంట్లో అంబేద్కర్ గారి పై కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్



షా చేసిన వాంగ్య వాక్యాలకు నిరసన గా నాయకులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి,అమిత్ షా వెంటనే రాజ్యసభ పదవికి రాజీనామా చేయాలని , అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తిరుపతి,పోషరాజు, రాజేందర్,లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క జితేందర్,లక్ష్మణ్, పెద్దిరాజు,అంబేద్కర్ సంఘ నాయకులు చంద్రమౌళి నవీన్,నరసయ్య,సోకేస్, అంజి,ప్రవీణ్,సతీష్,గణేష్ పోషరాజు తదితరులు పాల్గొన్నారు

## సెల్ఫోన్ అప్పగింత

మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా కలం) పట్టణంలో ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ రేగుంట రోడ్డు రైల్వే బ్రిడ్జ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు సెల్ఫోన్ పోగొట్టుకున్నారు. అటువైపు వెళుతున్న స్థానిక న్యాయవాది పుప్పాల లింబాద్రి మేన అల్లుడు చిత్తడి రిషిత్ కు దొరికింది. అది ఎవరిదో అని పరిశీలించి సమీప బంధువులకు ఫోన్ చేసి తెలియజేస్తే అరిగేలా జీవన్ అను వ్యక్తిదని తెలియజేశారు.దీనితో అతని ఆచూకీ తెలుసుకొని వారికి అతని సెల్ ఫోన్ ని అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ అప్పగించడంతో చిత్తడి రిషిత్, కొయ్యల లక్ష్మణ్, అరిగేల రాజశేఖర్ లకు అరిగేల జీవన్ కృతజ్ఞతలు తెలిపారు.



## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజాకలం) స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన గణ చరిత్ర సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను గ్రామ గ్రామాలలో సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని సిపిఐ ఎఐటియుసి నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు. ఆదివారం సిపిఐ పట్టణ కార్యవర్గ సమావేశం సి ప్రభాకర్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పాల్గొన్నారు. సిపిఐ పార్టీలో చేరాలని కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలు దళితులు గిరిజనులు మైనార్టీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి హక్కులు సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. ఈ నెల డిసెంబర్ 26న పార్టీ ఉద్భవించి 100 సంవత్సరాలు చేరిన సందర్భంగా జగిత్యాల జిల్లాలోని మండలాల పట్టణ గ్రామాలలో పార్టీని బలోపేతం నికి ప్రతి



కార్యకర్త గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవాల భాగంగా జెండాలు ఎగురవేసి ర్యాలీలు నిర్వహించి ప్రజలకు పార్టీ చరిత్ర తెలియజేయాలన్నారు. ఈనెల 31న కమ్యూనిస్టు పార్టీ యోధుడు బీడీ కార్మిక సంఘ నేత స్వర్గీయ కామ్రేడ్ చిలివేరి ప్రభాకర్ 31 వ వర్ధంతి కోరుట్లలో ఘనంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జరుగవలసిన సభ కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని 20 25 జనవరి 30 31న కోరుట్లలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఎండి మౌలానా, ముక్రం, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా, సాంబార్ మహేశ్, అందే రామయ్య, సింగం శ్రీహరి, కొక్కుల గంగాధర్, రామిల్ల రాంబాబు, అందే వంశీకృష్ణ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**- కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి తిరుపతి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ**



ఎండపల్లి, డిసెంబర్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి తిరుపతి ని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి తిరుపతిని నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని ఆర్‌టిఐ బోర్డు లు ఏర్పాటు చేయాలన్నారు ప్రజ లు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారు లు ఇవ్వాలని అన్నారు సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసు కొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసు కోవాలని దుర్వినియోగం చేయ కూడదని అవసరమైన సమా చారం మేరకే ప్రభుత్వ కార్యాల యాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన ఓరుగంటి తిరుపతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం రిజిస్టర్ 1 రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయట కు తీయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ కోడి విజయలత వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాకా సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే విజయరమణా రావు

సుల్తానాబాద్,డిసెంబర్ 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకా అన్ని వర్గాల ప్రజలను అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడని ప్రశంసించారు.దేశం గర్వించదగ్గ గొప్ప దళిత నేతగా,ఎన్నో ఏండ్లు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గాజుల



రాజమల్లు,సాయిరి మహేందర్,అబ్బయ్య గౌడ్,రవి, సజ్జత్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 22: బుగ్గారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆదివారం రోజున పూర్వ విద్యార్థులు అందరూ కలిసి వారు చదువుకున్న బుగ్గారం ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులందరూ చదువుకున్నప్పటి పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరికొకరు పంచుకొని ఆనందాల మధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెట్ పల్లిలో వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జువ్వాడి భవన్ లో ఆదివారం దివంగత కేంద్ర మాజీ మంత్రి జి వెంకట స్వామి కాక వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలల మాలలు వేసి నివాళు లర్పించారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అనంతరం ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కౌన్సిలర్ మర్రి సహదేవ్, మాజీ సర్పంచ్ పూదారి నర్సా గౌడ్ కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పిప్పర రాజేశ్, శ్రీనివాసరావు, వెంకట్ జాజాల రాజ్ గోపాల్, జాకీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ, కాక ల వర్ధంతి వేడుకలు

మెట్ పల్లి ( కోరుట్ల) డిసెంబర్ 22: (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం లో ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు స్వర్గీయ పివి రావు, దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



గుడిసెల (గడ్డం) వెంకటస్వామి ల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల లు వేసి , రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం, హక్కుల కోసం పివి రావు ఎంతగానో కృషి చేశారన్నారు. గూడు లేని వారి కోసం గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరుని గుడిసెలగా మార్చుకున్న ఘనత వెంకటస్వామికి దక్కుతుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కు వ్యతిరేకంగా గడ్డం వివేక్ వెంకటస్వామి చేస్తున్న పోరాటాన్ని మరువలేమన్నారు. నాటి నుండి నేటి వరకు మాలల అభ్యున్నతి కోసం హక్కుల కోసం పోరాడుతున్న వీరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గోరుమంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైకల్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, మగ్గిడి వెంకటి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ

**- స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**- భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజా కలం) పటణంలోని దుబ్బవాడలో అదివారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. పటణం కు చెందిన పాలేం విక్రమ్- హరిష కన్నేస్వామి ఇంట్లో అర్చకులు సంతోష్ శర్మ కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎలిగేటీ రమేష్, చింత లవకుమార్, రమణ,మెత్కురి రాంషాగౌడ్,రాకేశ్, మాజీ జడ్పీటీసీ కంఠం భారతి ,మాజీ సర్పంచ్ కంఠం రమేష్, కంఠం శివచరణ్,పుప్పాల చిన్న అంజయ్య,ఉజ్జగిరి శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుకుల వార్షికోత్సవ వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్22 (ప్రజా కలం) మైనారిటీ గురుకులం పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐ నిరంజన్ రెడ్డి, ఆర్ ఎల్ సి డాక్టర్ రాజేందర్ దాసరి పాల్గొన్నారు.అనంతరం సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సౌకర్యం కొరకు ఎంతో ఖర్చు చేస్తుందని దీనిలో భాగంగా గురుకులంలో చదివే విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని మైనారిటీ గురుకుల పాఠశాల కు అధ్యాపకులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కన్నం తిరుపతి, హరీశ్,రాకేశ్, సయ్యద సమీనా, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి సేవా మందిరం ప్రారంభం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు..**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22 (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సత్యసాయి సేవా మందిరంను అదివారం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి వెంకటరావు ప్రారంభించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరు తాటి వారికి సాయం చేసే భావనతో మెదలాలని సాయి భక్తులు సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకట రావు,జిల్లా అధ్యక్షులు ర్యాగళ్ల విలేశ్వర్ , సమితి కన్వీనర్ గూడ రమేష్ , సభ్యులు గంట శ్రీనివాస్, దొంతుల హరీష్, గణేష్, సత్యనారాయణ, ప్రసాద్, రత్నాకర్, వెంకటరమణ, గంగాధర్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో యువకుడు మృతి

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22( ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన జంగిటి నవీన్ s/o నరసయ్య ,32 సం.లు, ముదిరాజ్ అనునతన్ని అదే గ్రామానికి చెందిన జంగిటి చిన్న నరసయ్య ఏఇచ్చున్నs/o గుడ్డన్న,45 సం.లు,ముదిరాజు అనునతడు జంతువుల వేట కోసమని నిన్నటి రోజున 21 12 2024 రోజున రాత్రి 7 గంటలకు



అతని ఇంటికి వెళ్లి అతని తీసుకొని రాజేశ్వరావుపేట్ గ్రామ శివారులోని మహాజన్ వెంకటేశ్వర్ కి చెందిన మామిడి తోట వద్ద జేంగిటి చిన్న నరసయ్య అంతకుముందే అడవి పందుల కోసం అని ఎలక్ట్రిక్ వైర్ తో ఫెన్సింగ్ వైర్ కి కరెంట్ షాక్ పెట్టి ఉంచగా అది తెలియని మృతుడు జంగిటి నవీన్ అటువైపుగా వెళ్లి ఆ వైరు కాలికి తాకడం వలన మరణించినాడని నా భర్తను ఇంటి దగ్గర నుండి తీసుకెళ్లి అక్కడ ప్రమాదకరంగా కరెంట్ షాక్ పెట్టి ఉంచిన జంగిటి నరసయ్యఏ ఇచ్చున్న అనునతనిపై చట్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య అయిన జంగిటి రజిత ఫిర్యాదు మెరకి ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు, మరియు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్. మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# ఘనంగా మల్లికార్జునస్వామి జాతర వేడుకలు

**- మల్లన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ**

గొల్లపెల్లి డిసెంబర్ 22 ప్రజా కలం ప్రతినిధి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో శ్రీ మల్లికార్జనస్వామి జాతర వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం ఆలయ అర్చకులుహొ రాజేందర్ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి వేదమంత్రోచ్ఛరనల నడుమ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం సెలవు దినం కావడంతోహొ జాతర భక్తులతో పోటెత్తింది భక్తులు వారు పండించిన బియ్యం బెల్లంతో వండిన బోనాలను గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి వారికి సమర్పించి కొబ్బరికాయలు కొట్టిహొ మొక్కులు చెల్లించుకున్నారు భక్తుల తాకిడి ఎక్కువగాహొ రావడంతో క్యూలైన్ లో బారులు తీరారు .శివ సత్తుల పునకాలు ఒగ్గు పూజరుల ఢమరుక నాదాలు భక్తుల మల్లన్న నామస్మరణతో జాతర మార్మోగిపోయింది పలువురు భక్తులు ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పట్నాలు వేయించగా కొందరు భక్తులు పిల్లలకు పుట్టువెంట్రుకలు చెపించారు మల్లిఖార్జున స్వామిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ లు మల్లికార్జునస్వామి ధర్శించుకొని ప్రతేక పూజలు చేశారు ఆలయ అర్చకులు అధికారులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం స్వామివారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లు నిలువెత్తు ఎత్తు బంగారం (బెల్లం) తులాభారం వేయించి మొక్కు చెల్లించుకొని ఆ ప్రసాదాన్ని భక్తులకు పంచారు .హొ ఆలయ ఆదాయం టికెట్ల ద్వారా 70,610 సమకూరినట్టూ తెలిపారు జాతరలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో తప్పిపోయిన ఇద్దరుహొ పిల్లలను వారి తల్లిదండ్రులకు



గొల్లపెల్లి పోలీసులు అప్పగించారు. పిల్లల తల్లిదండ్రులు గొల్లపెల్లి ఎస్సై చిర్ర సతీష్, ఎస్ఐ ఉమా సాగర్, కానిస్టేబుల్ సంపత్ , వేణు పోలీస్ సిబ్బంది కిహొ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్ ఆలయ పౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య మండల అధ్యక్షుడు నిషాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ రెవెల్ల సత్యనారాయణ రెవెళ్ళ లింగన్న రమేష్ రెడ్డి పురంశెట్టి వెంకటేశ్ మహేష్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయి చరణ్ భౌతిక దేహాన్ని

# సందర్శించిన నాయకులు




ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం డిసెంబర్ 22 :అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, ఎటపాక గ్రామానికి చెందిన అలవాల సాయి చరణ్ ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో శనివారం యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది. మృతి విషయం తెలుసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం సీనియర్ నాయకత్వం అలవాల సాయి చరణ్ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ధైర్యం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎంఎస్ నాయకులు. ఇట్టి విషయాన్ని గౌరవ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లగా చరవాణి ద్వారా అలవాల సాయి చరణ్ తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,కోట ప్రభాకర్ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు కొప్పుల నాగమణిమాదిగ, ఎటపాక మండలం మాజీ ఉపసర్పంచ్ అలవాల వెంకట్రావు, జగజీవన్ రావ్, నలగట్ల శివ, బందెల అనంత్ దితరులు పాల్గొన్నారు..

## మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు,స్వర్గీయ పీవి రావు 19వ వర్థంతి సభ

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం డిసెంబర్ 22:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలో ఆదివారం నాడు భూపతి రావు కాలనీ నందు మాల మహానాడు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పివి రావు 19వ వర్థంతి సభను భద్రాద్రి కొత్తగూడెం మాలమహానాడు జిల్లా, అధ్యక్షులు దాసరి. శేఖర్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా శేఖర్ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావాలనే స్వర్గీయ పివి రావు మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడని పివి రావు ఐఎస్ క్యాడర్ కూడా లెక్క చేయకుండా మాలల హక్కుల కోసం ఎంతో కష్టపడి సుప్రీంకోర్టులో వేసిన వర్గీకరణ 2004లో కొట్టేసిన ఘనత పివి రావు దక్కిందని, నారా చంద్రబాబు లాంటి దుర్మార్గుడు ఈ దేశంలో ఉండకూడదని



దళితుల మధ్య ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ప్రయత్నాలు చేస్తాడని చంద్రబాబు నాయుడుకి రాజకీయ భవిష్యత్తు లేకుండా మాలలు చేస్తారని పివి రావు వర్థంతి, మరియు జయంతి వేడుకలు భారతదేశం లో ఉన్న మాలలు అందరు కలసి జరుపుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సుమన్,గంగారావు, రమేష్ ఝాన్సీ, సరూప,సంకీర్తన, గంగమ్మ,శ్రీను, కందుల పాపయ్య, చిట్టి బాబు,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

**ఎడమ కాలు విరిగి తీవ్రంగా రక్త స్రావం -త్రిబుల్ రైడింగ్ తో మితిమీరిన వేగం**

ప్రజాకలం ప్రతినిధి దుమ్ముగూడెం డిసెంబర్ 22:

ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ తో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఎడమ కాలు విరిగి (ఫ్యాక్చర్) తీవ్రంగా రక్త స్రావం అయిన ఘటన శనివారం సాయంత్రం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య (73) భద్రాచలం నుండి వచ్చిన ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుండి త్రిబుల్ రైడింగ్ మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వెంకటారామయ్య కు ఎడమ కాలు (ఫ్యాక్చర్) విరిగి తీవ్రంగా రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన 108 కు ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రథమ చికిత్స అందించి, వెంటనే దగ్గరలో ఉన్న ప్రవేట్ హాస్పిటల్ కు తరలించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకులు మహమ్మద్ జాబీర్ (20), బోళ్ల హేమంత్ (21) అయ్యప్ప మాధవ్ (21) లకు కూడా స్వల్పంగా గాయాలు కావడంతో ప్రథమ చికిత్స తీసుకొని డిచార్జ్ అయినట్లు తెలిసింది. ఈ ముగ్గురు యువకులది చర్ల మండలానికి చెందిన వారిగా గుర్తించారు.



# మందుబాబులకు అడ్డగా మారిన జిమ్

**- గుల్లకోటలో జిమ్ ఓపెనింగ్ కాకముందే మద్యం ప్రియుల సందడి**

**- ఇలా మందు తాగితే జిమ్ చేసేది ఎలా?**

ఎండపల్లి, డిసెంబర్ 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో గుల్లకోట మర్రి కాడ కల్లు మండువా దగ్గర ఈ మధ్యన కొత్తగా జిమ్ వేయడం జరిగింది. కాని జిమ్ ఓపెనింగ్ కాకముందే తెల్ల కల్లు తాగే ప్రదేశంలో ఎర్ర మందు తాగుతూ జిమ్ము చేసే ప్రదేశంలో కూర్చుండి ఎర్ర మందు తాగుతున్నారని మందుబాబులకు అడ్డగా మారిన జిమ్ అని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు ఇప్పటికైనా ఈ జిమ్ చేసే ప్రదేశంలో ఎవరిని మందు తాగకుండా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు కోరారు జిమ్ చేసే ప్రదేశంలో మద్యపానం నిషేధం అనే బోర్డులు పెట్టాలని వారు ఆరోపించారు అప్పుడప్పుడు పోలీసు వారు కూడా ఇలాంటి జిమ్, పార్క్, గుడి, బడి ప్రదేశాలలో కూడా అప్పుడప్పుడు ఓ కంట కనిపెట్టుతు ఉండాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.



## పట్టా పాస్ పుస్తకాలు కనిపించడం లేదు

**- పాస్‌బుక్ పట్టా నెంబర్ 14,19 : దాసరి వెంకటేశ్వరరావు**



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక డిసెంబర్ 22: అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన దాసరి. వెంకటేశ్వరరావు పట్టా పాస్ పుస్తకాలు డిసెంబర్ 14-12-2024 తేదీ నా ఆటోలో కన్నాయిగూడెం నుంచి భద్రాచలం వెళ్తున్న సమయంలో పోయాయనీ,పాస్‌బుక్ గుర్తులు: 1.కవర్ రంగు గోధుమరంగు 2.పాస్ బుక్ పట్టాదారు పేరు :దాసరి.ముత్తయ్య 3.గ్రామం కన్నాయిగూడెం4.పాస్‌బుక్ నంబరు పట్టా నెంబర్ 14,19 ఆటో డ్రైవర్ తో,కన్నాయి గూడెం గ్రామంలో,తన ఇంట్లో మరియు పరిసర ప్రాంతాల్లో అన్ని చోట్ల వెతకడం జరిగిందని,కానీ ఎక్కడా కనిపించలేదని, దయచేసి ఎవరికైనా నా పాస్‌బుక్‌లు కనపడితే,8096481796 నంబర్‌కి సంప్రదించగలరని,పాస్‌బుక్‌లు దొరికి అందజేసిన వారికి తగిన బహుమతిని అందజేస్తాను అని,దయచేసి పట్టా పాస్ పుస్తకాలను దుర్వినియోగం కాకుండా చూడగలరని, దాసరి వెంకటేశ్వరరావు పత్రికా ప్రకటన ద్వారా కోరడం జరిగింది.

## తుంబూరు దయాకర్ రెడ్డి, మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి



ఖమ్మం డిసెంబర్ 22( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం నగరంలోని ఆదివారము రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి, వెళ్లి.. దయాకర్ రెడ్డి , రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్



పాలేరు డిసెంబర్ 22( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని ఆదివారం శ్రీనివాస్ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో ఆదివారం వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన అక్కినేపల్లి.దేవయ్య చారి స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యాసురేష్ నాయక్. పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారి తో పాటు ఖమ్మం రూరల్ మండల నాయకులు కొక్కు రాజు,శేష్ రెడ్డి,నరేష్,సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి

**- స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం**

పాలేరు డిసెంబర్ 22(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి చేయూత

### - ఇరవై ఎనిమిది వేల రూపాయల అందజేసిన స్నేహితులు



వలిగొండ డిసెంబర్ 22 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుక్క నర్సమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందగా ఆమె కుమార్తె అనురాధతో పాటు (2004-05) పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు కలిసి సుక్క అనురాధకి 28000 ఇరవై ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సాయన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వనగంటి వెంకట్,బంధారపు రవి,కొమ్ము వెంకటేష్,కందుల చక్రపాణి, గాడిపల్లి సురేష్,నరేందర్ రెడ్డి,గులాం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయం అభివృద్ధికి

## రూ.50 లక్షల నిధులు మంజూరు





శామీర్ పేట, డిసెంబర్ 22 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ విష్ణు శ్రీ శివాలయం అభివృద్ధికి దేవాదాయ, ధర్మదాయ శాఖ నుంచి రూ.50 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి కొండ సురేఖకు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆలయ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామ పరిధిలోని అతి పురాతనమైన నాటి శ్రీ విష్ణు శ్రీ శివాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ..... ఈ ఆలయ కమిటీ పాలక వర్గం ప్రమాణస్వీకరానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ విచ్చేశారిని, అలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చామని గుర్తు చేశారు. ఆనాటి కాలంలోనే ఈ ఆలయానికి రూ.50 లక్షలు మంజూరు చేశారన్నారు. ఇందుకు గాను తోటకూర వజ్రేష్ యాదవ్, మాజి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ..... ఆలయానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన తోటకూర వజ్రెష్ యాదవ్ కు రుణపడి ఉంటామన్నారు. ఈ నిధులతో ఆలయ రాజగోపురం నీరాలి మండపం, స్వామి వారి పుష్కరిని, పుష్కర ఘూట్ నిర్మాణం చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్టా బాల్ నర్సింహా, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, బురిగళ్ళ రమేష్, గ్రామస్తులు విష్ణుగౌడ్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటగిరిప్రసాద్, తునికి వెంకటేష్, గోపిరెడ్డి, శ్రీధర్ చారి, సత్యనారాయణ, శేఖర్, సుధాకర్, ఆలయ పూజారీ త్రిగుళ్ల వెంకటేశ్వర శర్మ, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎం.సి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

ముంబై,( ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 22:

ఆనాటి మద్రాసు (చెన్నై) యూనివర్సిటీలో భారతీయ గణిత గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ 12వ జయంతి వేడుకలను ప్రారంభిస్తూ 2012 ఫిబ్రవరి 2న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ “డిసెంబర్ 22ని జాతీయ గణిత దినోత్సవం”గా జరుపుకోవాలని ప్రకటించిన విషయం విధితమే. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం ప్రతి ఏటా ఉత్సవంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే శనివారం ముంబైలోని బైకళ్ల నందుగల మేఘరాజ్ సేథి మున్సిపల్ సెకండరీ స్కూల్లో గణిత దినోత్సవం నిమిత్తంగా ఏడవ తరగతి పిల్లలు అనేక వినూత్న లెక్కల ఇన్స్ట్రుమెంట్స్ (పరికరాలు) తయారు చేశారు. ఉదాహరణకు టైప్స్ ఆఫ్ ఏంగిల్స్, నంబర్ స్క్వేయర్, ప్యరలల్ లైన్, లా ఆఫ్ ఇన్డాయిస్స్, మ్యాచ్ స్టిక్ పజ్జాల్స్, ఏటిఎం మెషిన్, మేజర్మెంట్ తదితర గణిత శాస్త్ర పరికరాలను స్వయం కృషితో సృజనాత్మకంగా నిర్మించి, పాఠశాలలో ఇతర విద్యార్థులందరి కోసం రోజంతా ప్రదర్శించారు. ఇట్టి విద్యార్థులకు అగస్టా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ కోఆర్డినేటర్ అమర్ సాలుంకె, ఏడవ తరగతి క్లాస్ టీచర్ కోట శ్రీనివాస్ గార్లు అన్ని విధాల సహకారాలు చిన్నారులకు అందజేశారు.



## ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యా వ్యవస్థలోని సమస్యలను

# పరిష్కరించేందుకు కృషి చేస్తా

### పిఆర్టియు తెలంగాణ ఉమ్మడి ఖమ్మం - నల్లగొండ - వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి

ఖమ్మం డిసెంబర్ 22( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని ఆదివారం త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లు ఐతె విద్యా రంగంలోని ప్రతి సమస్యని పరిష్కరించేందుకు కృషి చేస్తా నని టీజేపీసీ (36 సంఘాలు) బలపరిచిన పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు , టి పి సి సి అధికార ప్రతినిధి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు . ఆదివారం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో పి ఆర్ టి యు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు కొమ్మినేని అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ఖమ్మం - నల్లగొండ - వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగం లోని సమస్యలు - ప్రభుత్వము చే పరిష్కరింపబడె మార్గాలు అనే అంశంపై జరిగిన మీటింగు లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే సర్వీస్ రూల్స్ తయారు చేయించి గతంలో ఆగిపోయిన పదోన్నతులు ప్రతి ఉపాధ్యాయనికి దక్కే విధంగా కృషి చేస్తాను , సిపిఎస్ ను రద్దు చేయించి ఓపిఎస్ ను యిచ్చే విదంగా శత విధాల ప్రయత్నం చేస్తాను గతంలోనే ఇట్టి అంశంపైన పూర్తి స్థాయిలో పని చేసి మ్యానిఫెస్టోలో పెట్టించడం జరిగిందని తెలిపారు . మిగిలిపోయిన భాషా పండితులు , పి ఈ టి లకు పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తాను , ప్రతి సంవత్సరం విధిగా బదిలీలు పదోన్నతులు జరిగే విదంగా కృషి చేస్తాను



, ఇహెచ్ఎస్ (ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కొరకు కార్డు) ను ప్రతి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందే విధంగా కృషి చేస్తను , పాఠశాలల్లో విధిగా ఆటలు ఆడీన్చేందుకు ప్రతి పాఠ్య పుస్తక%శీ% లో ఆటలు కోసం ప్రతి తరగతికి గంట సమయం కేటాయించేలా సమయం ఇప్పిస్తను అన్నారు . ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసేందుకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్టిఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గార్లపాటి ఉమాకర్ రెడ్డి , ఎస్ఎల్టిఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తులు శ్రీనివాసచారి , ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ప్రచార కమిటీ ఇంచార్జి పాయిల్ రమేష్ , పి ఆర్ టి ఏ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఓం ప్రకాష్ , హరి ప్రసాద్ , పోట్ల నాగేశ్వరావు , దుబ్బాకుల శ్రీనివాసరావు , ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సుదర్శనాచారి , టి ఆర్ టి యు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష , శిరీష , వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ తమ వ్యూహాత్మక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా కొత్త కమర్షియల్ ఫ్రీజర్లు మరియు Visi కూలర్లను ఆవిష్కరించింది




హైదరాబాద్, 22 డిసెంబర్ 2024: భారత రిఫ్రిజరేషన్ పరిశ్రమలో ప్రముఖమైన పేరు అయిన ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ , తమ తాజా ఉత్పత్తి విభాగాలు “కమర్షియల్ ఫ్రీజర్లు,” ఇందులో చెస్ట్ ఫ్రీజర్లు, కూలర్లు మరియు Visi కూలర్లు ఉన్నాయి, వాటిని ఆవిష్కరించింది. ఈ పరిణామం ఐస్ మేక్ వ్యూహాత్మక ప్రణాళికలో ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ, మార్కెట్ ను విస్తరించి, వివిధ పరిశ్రమల కోసం శక్తి సామర్థ్యవంతమైన పరిష్కారాలను అందించే దిశగా ప్రయత్నిస్తోంది. చెస్ట్ ఫ్రీజర్లు మరియు కూలర్ల ఉత్పత్తి 2025 జనవరి 1నుంచి గుజరాత్‌లోని పూర్తిగా ఆటోమేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ లో ప్రారంభమవుతుంది, ఇది రోజుకు 200 యూనిట్ల సామర్థ్యంతో, సంవత్సరానికి 72,000 యూనిట్ల వరకు ఉత్పత్తి చేయగలదు. Visi కూలర్ల మొదటి ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 25 యూనిట్లు, ఇది సంవత్సరానికి 8,000 యూనిట్లకు చేరుతుంది. ప్రారంభంలో ఉత్పత్తి మాన్యువల్‌గా ఉంటుంది, కానీ భవిష్యత్తులో సంస్థ పూర్తి ఆటోమేషన్ దిశగా మార్పు చేయాలనుకుంటోంది. Visi కూలర్లు 300 లీటర్ల నుండి 1,000 లీటర్ల వరకు ఉంటాయి, వీటిని ఫుడ్, బేవరేజెస్, మరియు రిటైల్ విభాగాల కోసం రూపొందించారు. ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎండి శ్రీ చంద్రకాంత్ పటేల్ మాట్లాడుతూ, “మా కొత్త ఉత్పత్తి విభాగాల ప్రారంభం ఐస్ మేక్ నూతన ఆవిష్కరణల మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతను చాటుతుంది. తయారీలో వ్యూహాత్మక పెట్టుబడులు మరియు వినియోగదారుల అవసరాలపై ప్రత్యేక దృష్టితో, రిఫ్రిజరేషన్ రంగంలో మా నాయకత్వాన్ని బలోపేతం చేసి, FY2028 నాటికి 1,000 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం.”

## ఘనంగా పీవీ, కాకల వర్ధంతికి నివాళి



కోరుట్ల,( ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 22:

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘంలో ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు దివంగత పివి రావు, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల (గడ్డం) వెంకటస్వామిల వర్ధంతిని వినయంగా నిర్వహించారు. ఆరంభంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, 2నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం, హక్కుల కోసం పివి రావు ఎంతగానో కృషి చేశారన్నారు. గూడు లేనివారి కోసం గుడిసెలను వేయించి తన ఇంటి పేరుని “గుడిసెల” గా మార్చుకున్న ఘనత వెంకటస్వామికి దక్కుతుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా తన కుమారుడు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి చేస్తున్న పోరాటాన్ని మరువలేమన్నారు. నాటి నుంచి నేటి వరకు మాలల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాడుతున్న వీరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గోరుమంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైకల్, ఆలిండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, మగ్గిడి వెంకటి తదితర్లు పాల్గొన్నారు.

### తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

# పేదలకు బెడ్ షీట్లు వితరణ

గజ్వేల్:22 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో ఆదివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు భవన్ లో తలకోక్కుల చంద్రకళ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగాట్రస్ట్ భవన్ లో వంద మంది పేదలకు సోలాపూర్ బేడీషీట్ లు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంగా ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని రాబోయే రోజులలో ట్రస్టు ద్వారా విన్నూత సేవ కార్యక్రమాలు చేపడతా మని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, దేవులపల్లి రాజారామ్, ఇప్ప ప్రభాకర్, ఆడెపు బాలచంద్రం, కృష్ణమూర్తి, తుమ్మ నర్సింలు, శ్రీనివాస్, దూడం



శ్రీరాములు, శివ కుమార్, మాదాసు జగదీశ్వర్, చెప్యాల మల్లేశం కోశాధికారి టీ.దుర్గా ప్రసాద్, కార్యదర్శి టీ.మధుసూదన్, సభ్యులు ఆడెపు వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, స్వరూప, సరోజినీ దేవి, శోభారాణి, మణికాంత్, కృష్ణకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి

## అయ్యప్ప ప్రసాదం అందజేత

### - బిఆర్ఎస్ యువజన నాయకుడు గంగాధరి బలరాం



శామీర్ పేట, డిసెంబర్ 22 ( ప్రజా కలం ప్రతినిధి ) మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటి ఉప్పర్ పల్లి గ్రామం 2వ వార్డు బిఆర్ఎస్ యువజన నాయకుడు గంగాధరి బలరాం ఆదివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..... అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుదీక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక



నాగిరెడ్డిపేట్ డిసెంబర్22ప్రజాకలం నాగిరెడ్డిపేట్ మండలం వాడి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీఆర్ ఎస్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మంగలి యాదగిరి పాల్గొన్నారు.

### ఘనంగా ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో

## గణిత మేధావి రామానుజన్ వేడుకలు

గజ్వేల్:22 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ మండలంలోని ఆర్ అండ్ ఆర్ పల్లెపహాడ్ ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ అన్నారు. ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ జయంతిని పురస్కరంచుకుని విద్యార్థులు స్వయంగా గణిత శాస్త్ర ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయురాలు బి.మంజుల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని ప్రపంచం గర్వించదగ్గ మహా మేధావి శ్రీనివాస రామానుజన్ అని మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మదన్ మోహన్



నాగిరెడ్డిపేట్ డిసెంబర్22ప్రజాకలం నాగిరెడ్డిపేట్ మండలం లోని ఆయా గ్రామాల్లో జరిగిన పెళ్లి మరియు వివాహ నిశ్చితార్థం కార్యక్రమాలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని తాండూర్ పీఏసీసీఎస్ ఛైర్మన్ ఆకిడి గంగారెడ్డి కూతురు వివాహ నిశ్చితార్థం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండలం లోని ఆత్మాకూర్ గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి కూతురు నిశ్చితార్థం కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మెల్లకుంటా తండాలో నీలయా నాయక్ కూతురు వివాహం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీదర్ గౌడ్ నాయకులు రాం చంద్రారెడ్డి, విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి,సంజీవులు,నర్సింహారెడ్డి, భీం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మనం ఫౌండేషన్ ఆర్థిక సహాయం



గజ్వేల్:22 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం అయిన దిలాలపూర్ గ్రామానికి చెందిన సూర్య కళ అనే వివాహిత కి గజ్వేల్ కు చెందిన మనం ఫౌండేషన్ అండ గా నిలిచింది. ఫౌండేషన్ అధ్యక్షులు గొడుగు స్వామి ఆధ్వర్యం లోని పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.సూర్య కళ త్వరగా కోలుకోవాలని త్వరగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ కోశాధికారి ఆంజనేయులు,సభ్యులు సత్యనారాయణ చారి,రాజు గౌడ్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## రాయపోల్ మండల కేంద్రంలో కిరాణా షాపులలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు - బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 22. యువత డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి ఆరోగ్యానికి హానికరమని బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో కిరాణ షాప్ లలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండాహొతల్లిదండ్రులు శ్రద్ధవహించాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలను యువత ఎక్కడైనా వాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిసిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్న అక్రమంగా రవాణా చేసిన, వాటిని విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాశెట్టి నరేష్, సిల్వేరి ఆంజనేయులు కిరాణా షాపుల్లో గుట్కా, అంబర్ ప్యాకెట్స్, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవయ్య, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ స్వామి, నార్కోటిక్ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భరోసా... అమిత్ షా ఛిఛోరా...

## అంబేడ్కర్ ను అవమానించిన అమీత్ షా ను మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలి

## అమీత్ షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుతో పాటు రాజద్రోహం కేసు నమోదు చేయాలి

## డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

గజ్వేల్ నియోజకవర్గం: 22 డిసెంబర్ 2024 (ప్రజాకలం ప్రతినిధి )



రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో కేంద్ర హోంశాఖమంత్రి అమీత్ షా రాజ్యాంగ సృష్టికర్త అంబేడ్కర్ పై అనుచిత వ్యాక్యలు చేస్తూ వ్యంగ్యంగా మాట్లాడిన అమీత్ షా ను మోడి కేబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని ఆదివారం అనంతరావుపల్లి చౌరస్తా లో అమీత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనగారిన వర్గాలకు అంబేడ్కర్ ఒక భరోసా.. అమీత్ షా ఒక ఛిఛోరా అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ నిండు సభలో అంబేడ్కర్ గురించి ప్రాస్తవిస్తూ అంబేడ్కర్, అంబేడ్కర్ అనడం ఫ్యాషనైపోయింది దానికి బదులు దైవనామ స్మరణచేస్తే ఏడు జన్మలదాకా స్వర్గమన్నదక్కుతుందని అంబేడ్కర్ పట్ల బిజెపి, అరెస్సెస్ బావజాలన్ని బయటపెట్టరన్నారు. కడుపు నిండిన వారికి స్వర్గలోక ద్వారాల వైపు చూపుండవచ్చు. కానీ కులం, మతం, జెండర్, అంటరానితనం, అసమానతలతో అనునిత్యం వివక్షత ఎదుర్కొంటున్న సబ్బండవర్గాల అన్నం గిన్నె అంబేడ్కర్ అన్నారు. సామాజికి, రాజకీయ, ఆర్థిక, సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కొసం పాటుపడిన అంబేడ్కర్ ని విస్వాసాలమిద అదారపడిన దైవనామంతో పొల్చి తక్కవ చేయడం దారుణ మన్నారు. ఏడు జన్మల్లో మేము భగవంతుడి నామజపం చేస్తే స్వర్గం వస్తుందో లేదో మాకు తెలియదు కాని ఈ జన్మలో అంబేడ్కర్ నామం జపిస్తే మాత్రం మాకు రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం, గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది అన్నారు. అమీత్ షా బహిరంగ క్షేమాపన చెప్పేవరకు దేశమంత అగ్గేమండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత యూత్ నాయకులు కొప్పు రవి, దాసరి రాజు, దాసరి రజినీకాంత్, దావనమైన మల్లేశం, దాసరి కపిల్, పెర్క శ్రీకాంత్ మంకిడి రజినీకాంత్, గద్దరాజు, సిద్దం బాను, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంట ఎండినా సహించేది లేదు

## - రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై సోయి లేదు

## - కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందివ్వాలి

## - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 22. మల్లన్న సాగర్ లో పుష్కలంగా నీళ్ళున్నా, రైతులకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లిలో ఆయన ఆదివారం విలేఖరులతో మాట్లాడారు. కెసిఆర్ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వరకు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మల్లన్న సాగర్ జల బాండాగారంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలువగానే ఏడాది క్రితం నుండి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ల నుండి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా పిల్ల కాలువలు పూర్తి చేయాలని ప్రభుత్వంను కోరడం జరిగిందన్నారు. ఎన్ని సార్ల విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాలువల నిర్మాణం పక్కన పెట్టి హైదరాబాద్ కు నీళ్లు తీసుకోవడానికి పనులు చేపడుతున్నారని, వీరికి రైతుల మీద ఏ పాటి ప్రేమ ఉందొ అర్థమవుతుందన్నారు. ఈ ఏడు వర్షాభావ పరిస్థితి ఏర్పడటంతో యాసంగి సాగు ప్రశ్నర్థకంగా మారిందన్నారు. యాసంగికి కాలువలు నిర్మించి సాగునీళ్లు విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండి పోవడం ఖాయమన్నారు. ఒక్క గుంట పొలం ఎండినా అది ప్రభుత్వ వైఫల్యం అవుతుందని, ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో గతంలో నిర్మించిన కాలువలు పిచ్చి గడ్డి, మొక్కలతో, పూడికతో నిండిపోయిందని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాలువలు పూర్తి చేసి చెరువు, కుంటలకు, పంట పొలాలకు సాగునీరు విడుదల చేయలేని పక్షంలో హైదరాబాద్ కు మల్లన్న సాగర్ నుండి తరలించే నీటిని వేలాది మంది రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.. ఇప్పటికే రుణమాఫీ 50% మాత్రమే అయిందని, 100% మాఫీ చేయాలని ఆయన కోరారు. రైతు భరోసా సైతం వానాకాలం, యాసంగి రెండు పంటలయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి, రైతుల హితమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భోంపల్లి మనోహర రావు, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, తొగుట మండలపార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి, నాయకులు హన్మాండ్ల కాడి రాజిరెడ్డి, కర్ణంపల్లి రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, రామచంద్రం గౌడ్, ఇప్ప ప్రభాకర్, చింతకింది మంజూరు తదితరులు ఉన్నారు.



# సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

## - టిఫిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 22 : గత పదమూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్, రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి కనకయ్యతో సందర్శించి మాట్లాడారు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, వెనుకబడిన వర్గాల ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలనే ఆశయంతో 2004లో దేశ వ్యాప్తంగా 4962, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను నడుపుతున్నారు. లక్షా ఇరవై ఐదు వేల మంది విద్యార్థినీలు చదువుతుండగా, సుమారు 20 వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ కేజీబీవీలలో స్పెషల్ అధికారి, సీఆర్టీ, పీజెసిఆర్టీ, పీఈటీ, అకౌంటెంట్, ఎఎన్ ఎం, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, 20 ఏండ్లుగా కనీస వేతనం లేకుండా కాంట్రాక్ట్ పద్ధతిన పనిజేస్తున్నారు. అదే విధంగా సమగ్ర శిక్షలో మండల యం.ఐ.ఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, జిల్లా స్థాయిలో ఏపీవో, సిస్టం అనాలిస్ట్, టెక్నీకల్ పర్సన్, అటెండర్, డివిజన్ స్థాయిలో డీఎల్ఎంటిలు ఫిక్సడ్ వేతనంపై పనిచేస్తున్నారు. వీరికి సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీమ్ కోర్ట్ తీర్పును అమలు చేయకుండా. చాలీ చాలని జీతంతో జీవితాలు వెల్లడిస్తున్నారు. మొదటి ప్రభుత్వంలో పే రివిజన్ కమిషన్ సిఫార్సులు మేరకు చెల్లించడం లేదు. ఉద్యోగ భద్రత లేదు, ఆరోగ్య కార్డులు అమలు లేదు. సెలవులు వినియోగించుకోవాలన్నా ఎన్నో ఆంక్షలు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని ఇతర రాష్ట్రాలలో క్రమబద్ధీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సేవలను క్రమబద్ధీకరించాలని ఉద్యమలు జరుగుతున్నప్పటికీ కూడా పాలకులు పట్టించుకోవడం లేదు, పలు డిమాండ్ల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఈ పోరాటాన్ని టిపిటిఎఫ్ గుర్తించి, వారికి మద్దతుగా నిలుస్తుంది. విద్యారంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, బోధన సిబ్బందిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, వేతన స్కేలును అమలు చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యా శాఖలో విలీనం చేయాలి. 20 లక్షల ఉద్యోగ విరమణ బెనిఫిట్ ఇవ్వాలి. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రతి ఉద్యోగికి 10 లక్షల జీవిత భీమా చెల్లించాలి. 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. కెజిబివి స్పెషల్ అధికారులకు మోడల్ స్కూల్ నిర్వహణ బాధ్యతలను తొలగించాలి. 27 రోజులు సాధారణ సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు, హిస్టరెక్టమీ సెలవులు ఇవ్వాలి. అందరికి ఆరోగ్య కార్డుకు ఆమెకు వేయాలి. ప్రతి సంవత్సరం రెన్యూవల్ పద్ధతిని తొలగించాలని కోరారు.

# బీఆర్ఎస్ కు అంతే భారత రైతు సమితి-కేటీఆర్

## రైతులకు బహిరంగ లేఖ, రైతు భరోసా పై ప్రభుత్వాన్ని నిలదీయాలి




బ్యూరో: డిసెంబర్ 23: ప్రజాకలం ప్రతినిధి
బీఆర్ఎస్ అంటే.. భారత రైతు సమితి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కొత్త అర్థం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుకోసం కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. అన్నదాతాలారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను ఎగవేసేందుకు పన్నాగాలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేసే మోసాన్ని ఎదిరించాలని సూచించారు. ఇక రాష్ట్రంలో ఆంక్షలు, కోతలతో సగం మంది రైతులకు అన్యాయం చేసేందుకు ఎత్తులు వేస్తుందని సూచించారు. వారి ఎత్తుగలకు చిత్తుచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసే ప్రతి రైతుకు, ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అదితప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని, అందుకోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. రైతు భరోసా పై శాసనసభలో చర్చ నిర్వహించలేదని, ఏమీ చెప్పకుండానే సభ ముగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మరోవైపు సంబంధంలేని అంశాలను తెరమీదుకు తీసుకువచ్చి సభను, చర్చను మళ్లించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అతి తెలివితో రైతు భరోసా అంశాన్ని పక్కదారి పట్టించాడని విమర్శించారు.
కొర్రీలు, కోతలతో కాంగ్రెస్ ఎత్తుగడ
కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి పైగా ఎగవేసేందుకు ఎత్తుగడలు చేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అన్నదాతలు తస్మాత్ జాగ్రత్తా అంటూ మేలుకొలిపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ చేయనున్న వంచనను గ్రహించాలని, ఎటువంటి ఆంక్షలు లేకుండా ఆందోళన చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఇప్పుడు మేల్కొకపోతే భరోసా ఊసే ఉండదని గుర్తు చేశారు. రైతులకు గోస మాత్రమే మిగులుతుందని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలు రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నదని, అదే జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి కింద భోరాస రావని హెచ్చరించారు. రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదేనని ఆరోపించారు. రూ. 22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు.. క్రషర్లుకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తున్నదని ఆరోపించారు.
నోరు విప్పితేనే న్యాయం, మౌనంగా ఉంటే దగా తప్పదు..
చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను, నక్కజిత్తులను తిప్పికొట్టాలని, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలన్నారు. మౌనంగా వుంటే దగా పడతాం.. నోరు విప్పకుంటే అన్యాయమైపోతాము. మీతో కలిసి మేము నడుస్తాం.. మీ ఆందోళనకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో దంచికొడదాం.. రైతుకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ కబళిస్తుంటే చూస్తూ ఊరుకోమని లేఖలో పేర్కొన్నారు.

# పీవీ రావు, కాకా వెంకటస్వామిల వర్ధంతి నివాళులు

ఆర్మూర్,(ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 22: ఆర్మూర్ లో మాల మహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు, తొలి, మలి దశ తెలంగాణ పోరాట యోధుడు, కార్మిక వర్గ క్రాంతిరేఖ, గుడులేని ప్రజల జీవితాల్లో గుడిసై వెలుగులు నింపిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ గడ్డం వెంకటస్వామి(కాకా)ల వర్ధంతి సందర్భంగా నేడు అంబేద్కర్ చౌరస్తాలో మాల సంఘాల జేఏసీ ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘాల జేఏసీ కో-చైర్మన్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ మాల సామాజిక వర్గ అస్తిత్వం, ఆత్మగౌరవం, ఐక్యత, అభివృద్ధి కొరకు తమ జీవితాలను దారబోసిన పీవీ రావు, కాకా వెంకటస్వామిల జీవితాలను మాల యువత ఆదర్శంగా తీసుకుని మాల జాతి అభివృద్ధికి పాటుపడాలనిపిలుపునిచ్చారు. పీవీరావు గారు దళితుల ఐక్యతకు విఘాతం కలిగిస్తు దళితులను ఉప వర్గీకరించే మనువాదా పాలకుల కుట్రలకు వ్యతిరేకంగా పోరాడి దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం తన జీవితాన్ని తృణప్రాయంగా వదిలిన నిరడంబరా, నిఖార్సయిన త్యాగశీలి పీవీరావుగారన్నారు. కాకా వెంకటస్వామి అంటరాని గుడిసె నుండి అఖిల భారత స్థాయిలో పదవులకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడని, తొలి, మలి దశ తెలంగాణ పోరాటంలో పాల్గొని తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయిలో వినిపించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పెద్దలను ఒప్పించి 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన గొప్ప నాయకుడు కాకా వెంకటస్వామి గారన్నారు, కాకా కార్మిక మంత్రిగా అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అసంఘటిత రంగంలోని కార్మిక లోకానికి పెన్షన్ ఇప్పించిన గనుడన్నారు తన జీవితంలో అనేక గొప్ప నిర్ణయాలు తీసుకొని పేద ప్రజాలపలిట గొప్ప వ్యక్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో



ఆర్మూర్ మాల సంఘాల జేఏసీ సభ్యులు పింజ పెద్ద బోజన్న, షెట్పల్లి నారాయణ, పులి సాయిరాం, నగసేన్ మాల, అగ్గు క్రాంతి, పింజ భూమేశ్వర్, టీం నాయకులు ఆంద్రయ్య, అబ్బా రవి, వినయ్ కుమార్, మామిడి రవీందర్, రత్నం, అంబులెన్స్ రాజు, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు తో టీవీ మెకానిక్ మృతి



నాగిరెడ్డిపేట్ డిసెంబర్22ప్రజాకలం నాగిరెడ్డిపేట్ మండలం లోని గోపాల్ పెట్ లో టీ వీ మెకానిక్ గ పనిచేస్తున్న ముహమ్మద్ నజీర్ ఆదివారం ఉదయం గుండెపోటు కు గుర్రై మృతి చెందాడు. కరోన సమయంలో కరోన వ్యాక్సిన్ రెండు పర్యాయాలు వేయించుకున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. మంచి ఆరోగ్యవంతంగా ఉన్న నజీర్ అకస్మాత్తుగా గుండెపోటు తో మృతి చెందడం మండల వాసులను కలిచివేసింది. మంచి మిత్రుడు మెకానిక్ ను కోల్పోవడం ఎంతో బాధాకరమని నాయకులు ప్రజాప్రతినిధులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# అభిమాని అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

## మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కు కన్నీటి వీడ్కోలు



చేవెళ్ల, డిసెంబర్ 22, (ప్రజా కలం) చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మిత్రులు గూడురి శ్రీనివాస్ అంత్యక్రియల్లో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కనకమామిడి గ్రామంలో శనివారం శ్రీనివాస్ పార్థీవదేహానికి నివాళి అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని ఆయన లేని లోటు కుటుంబానికి, పార్టీకీ తీరని లోటని కేఎల్ఆర్ విచారం వ్యక్తం చేశారు. మన మధ్య లేకున్నా గ్రామానికి, సమాజానికి శ్రీనివాస్ గారు చేసిన సేవలు ఎప్పుడూ గుర్తు ఉంటాయని కన్నీటి వీడ్కోలు పలికారు. వారి కుటుంబానికి ఎల్లవేళ్లల అండగా ఉంటానని కిచ్చెన్నగారు మనోధైర్యం ఇచ్చారు. గ్రామంలో మహాప్రస్థానం వరకు జరిగిన ర్యాలీలో కేఎల్ఆర్ సహా కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇత్వార్ పేట్ లో సామజిక వివాహం



బాల్కొండ,(ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 22: జంబూ ద్వీపం జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం ఏనుగందుల కిరణ్ మహారాజ్ (వరుడు) అంజలి మహారాణి (వధువు) ల మధ్య సామాజిక వివాహం జిల్లా నిజామాబాద్ బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ ఊర్లో వినూత్నంగా జరిగింది. ఈ వివాహానికి అంబేద్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న ఉరఫ్ డి.ఎల్ మాలజీ ప్రత్యేకంగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువు వరులకు డాక్టర్ అంబేద్కర్ రాసిన "బుద్ధుడు ఆయన ధర్మం" అనే గొప్ప గ్రంథాన్ని భేటీగా ఇచ్చారు. అనంతరం లింగన్న మాట్లాడుతూ జంబూ ద్వీప జాగృతిని స్థాపించిన డాక్టర్ విశారదన్ మహారాజ్ కి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన తమ ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్యకర్తలకు పూలే అంబేద్కర్ల సాంస్కృతిక వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న తీరునూ కొనియాడారు. అందులో ఇలాంటి పెండ్లిలు గ్రామా స్థాయిలో జర్పడం గర్వించదగిన విషయమన్నారు. ఇవీ బహుజన సాంస్కృతిక ఉద్యమానికి గీటు రాయి లాంటివని పేర్కొన్నారు. ఈ శుభకార్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు సుమన్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు మైపాల్ మహారాజ్, మండల అధ్యక్షులు నిషాంత్ మహారాజ్ తదితర్లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇట్టి పెండ్లికి హాజరైన వివిధ ఊర్ల ప్రజల మధ్య మంచి సాంప్రదాయంగల సామాజిక పెండ్లి అంటూ చర్చా సాగింది.

## కలెక్టరేట్లో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 22 : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటస్వామితో తనకు గల అనుబంధాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

కూకట్ పల్లి, డిసెంబర్ 22, ప్రజా కలం ప్రతినిధి: కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన పి మంజుల భర్త రవికృష్ణ అనారోగ్య కారణాల వల్ల హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్ పల్లి లోని జీవీర్ కార్యాలయానికి వచ్చి సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చెపించగా మంజుల కు 33,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరు అయినవి. ఆ యొక్క చెక్కును బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, సీనియర్



నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీర్ ) కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, ప్రవీణ్, మధు, సలీం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు రామానుజన్

■ సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ లో శ్రీనివాస రామానుజన్ 137 జయంతి వేడుకలు

■ సిల్వర్ డ్రాప్ స్కూల్ అధినేత జై శ్రీనివాసరావు





మహేశ్వరం ,డిసెంబర్ 22, (ప్రజా కలం)

ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు రామానుజన్ అని సిల్వర్ డ్రాప్ స్కూల్ అధినేత జై శ్రీనివాసరావు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం జిల్లల్ గూడ సిల్వర్ డ్రాప్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రామానుజన్ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం సిల్వర్ డ్రాప్ స్కూల్ అధినేత జై శ్రీనివాసరావు మాట్లాడారు ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు,భారతదేశ కీర్తి ప్రతిష్టల్ని ప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసిన వారు శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. విద్యార్థులు రామానుజన్ ని ఆదర్శంగా తీసుకొని చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ జిల్లల్ గూడ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రవేత్త జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత శాస్త్రా నమూనాలు తయారు చేసి వాటి యొక్క వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఈ క్రింది నమూనాలు అయినా హైట్ వె-ంజర్మెంట్ డివిజన్ మిషన్ లైన్స్ యాంగిల్స్ టైం మ్యాచ్ పార్క్, జామెట్రికల్ ఫింగర్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగ ఉపాధ్యాయులు ఆర్ కృష్ణమూర్తి, ఆర్ స్వప్న, రమ-ేష్, విజయలక్ష్మి, శాంతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ డ్రాప్స్ హై స్కూల్ లో రామానుజన్ జయంతి వేడుకలు

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గం

■ బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాస్తారోకో నిర్వహించిన జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్

■ సిఐటియు గండిపేట కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్

■ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి



గండిపేట, డిసెంబర్ 22, (ప్రజా కలం)

గండిపేట మండల్ బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ సిఐటియు గండిపేట కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీల్లో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే డైలీ వైస్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్నారు. సిబ్బంది పర్మనెంట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదు పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణిస్తున్నారు ప్రస-్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంఐఆర్ ఫిక్స్ ప్లే కార్మికులను పర్మినెంట్ చేయాలి రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 గాని నిర్వహించాలి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలి కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చుల నిమిత్తం 50,000 తక్షణమే సహజంగా కుటుంబానికి అందజేయాలి కార్మికులకు 10 లక్షల ఇన్సూరె-న్స్ సౌకర్యం కల్పించాలి కార్మికులకు అందించే రైన్ కోట్లు స్వెటర్లు సభ్యులను కొబ్బరినూనె ఇతర సామాగ్రిని పూర్తిస్థాయిలో అందజేయాలి పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో చేయడం లేదు జమ చేయని మున్సిపల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు సురేష్. జగన్ సుభాష్. రామాంజనే-యులు,నవీన్, నరేందర్,రాము, లక్ష్మీనారాయణ, కార్మికురాలు భారతమ్మ. అంజమ్మ. పార-్వతమ్మ,స్వరూప, సావిత్రి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీ చంద్ రెడ్డిమర్యాద పూర్వకంగా కలిసిన

# కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిగురింత దయాసాగర్ రెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా కలం)

తెలంగాన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా గెలుపొందిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీ చంద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిని చిగురింత దయాసాగర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యువ నాయకులు పనిచేయాలని ప్రజా సంక్షేమం కోసం ప్రజాభివృద్ధి కోసం ముందుకు నడవాలని కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం యువ నాయకులు స్థానికల నాయకులతో కలిసి పని చేస్తూ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. చిగురింత దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా పనిచేస్తానని నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.

# శ్రీ హిల్స్ కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లోని శ్రీ హిల్స్ కాలనీలో ఉన్న అటువంటి డ్రైనేజీ సమస్యలు మేయర్ దృష్టికి తక్షణమే తీసుకెళ్లడం జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు..

ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకోసమే కాలనీలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకొని మేయర్ దృష్టి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఆయన అన్నారు. ఇలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని వారికి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

బూత్ కమిటీల తోనే పార్టీ బలం

ఉత్సాహంగా బూత్ కమిటీలు భూత్ అధ్యక్షులు ఎన్నిక

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

బడంగ్ పేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా కలం)

బిజెపి పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని బడంగ్ పేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. బూత్ కమిటీల తోనే బీజేపీ పార్టీ బలంగా ఉంటుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో కుర్మాల్ గూడ జెఎన్యూఆర్ఎం కాలనీ లో బూత్ 308,309 బూత్ అధ్యక్షుడుగా కర్ణమోని శ్రీరాములు,కొప్పరి శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్వాయి లక్ష్మణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడంగ్ పేటలో మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి పార్టీ మరింత బలంగా చేయడానికి బూత్ కమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం బూత్ కమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయని బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ అభివృద్ధి కోసం పార్టీ గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ మోసాలలో ప్రజలకు తెలియజేసి బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, తిరుపతి సంతోష్ ముదిరాజ్, వేణుగోపాల్, ప్యాట్ నరేష్ బాబు, మహిళా నాయకురాలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ వీల్ చైర్ క్రికెట్ విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా కలం)



ఈ నెల 2 నుంచి 6 వరకు జరిగిన జాతీయస్థాయి ఉమాంగ్ గౌరవదీప్ నేషనల్ వీల్ చైర్ క్రికెట్ మధ్యప్రదేశ్ భోపాల్ లో జరిగిన ఈ టోర్నమెంట్లో తెలంగాణ, కేరళ, హర్యానా, చతిస్ గడ్ మధ్యప్రదేశ్ జమ్మూ కాశ్మీర్ తదితర రాష్ట్రాలు పాల్గొన్న ఈ పోటీలో ఫైనల్లో జమ్మూ కాశ్మీర్ మీద తెలంగాణ జట్టు అద్భుతమైన ఆటతీరుతో ఈ సీరియస్ కి కెప్టెన్ గా వ్యవహరించిన రామకృష్ణ ఆధ్వర్యంలో విజయాన్ని సొంతం చేసుకుని ఛాంపియన్ గా జాతీయ స్థాయిలో నిలవడం యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ వీల్ చైర్ క్రికెట్ జట్టు సభ్యులు కోటేశ్వర్, సురేష్, రవి, సమీయుద్దీన్, సమీర్, సాలయ్య, గుండ్య నాయక్, మల్లికార్జున్, నరేష్, రాము జె సురేష్ గార్లను అభినందించారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 22, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నేదునూర్ గ్రామానికి చెందిన వెంకటా చారి కుమారుడు అరవింద్ చారి చేతికి సంబంధించిన శస్త్రచికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా నేదునూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి ని సంప్రదించగా వారు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి వివరించగా గొప్పమనసున్న సబితమ్మ ఎల్ఓసి ద్వారా రూ 40,000/- అందజేశారు. అనంతరం శస్త్రచికిత్స విషయమై నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ గారితో మాట్లాడరు. ఎల్ఓసి అందుకున్న అరవింద్ చారి సబితా ఇంద్రారెడ్డి గారికి కృతజ్ఞత పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..